

మాయపూర్‌లో ఇంటింటికీ తిరిగి వంద శాతం పన్నులు వసులు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

# దిలావర్‌పూర్ టాప్

- పంచాయతీల్లో వంద శాతం పన్నుల వసూలు
- కేసీఆర్ సర్కారు కల్పించిన వసతులే కారణం

దిలావర్‌పూర్, మార్చి 16 : నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో 12 గ్రామ పంచాయతీ(జీపీ)లు ఉన్నాయి. ఇందులో ఐదు పంచాయతీలు వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయగా.. మిగితా ఏడు జీపీలు 85 శాతానికిపైగా వసూలు చేసి జిల్లాలోనే మండలం మొదటి స్థానంలో ఉంది. వసూలు లక్ష్యం రూ.48.15 లక్షలు కాగా.. నేటి వరకు రూ.40.36 లక్షలు వసూలు అయ్యాయి. ఇందులో బన్సపల్లి 91, గుండంపల్లి 92, కంజర్ 100, మాడెగాం 100, మాయపూర్ 101, సముందర్‌పల్లి 100, సాంగ్వీ 100, సిర్గాపూర్ 91, న్యూ లోలం 90, కాల్వతండా 80, కాల్వ 84, దిలావర్‌పూర్ 70 శాతం వసూలు అయ్యాయి.

**కేసీఆర్ సర్కారు చర్యలే కారణం..**

కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా వంద శాతం పన్నులు వసూల అయ్యాయి. నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వందశాతం పూర్తి చేయాలి. ఇందుకు పంచాయతీ కార్యదర్శి, ఇతర పంచాయతీ సిబ్బంది వంద శాతం వసూలు చేయాలి. ప్రతి ఇంటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్రం గ్రామంలో చేస్తున్న పనులను వివరిస్తూ, పన్నులు కట్టాలనే ఆలోచనను తీసుకొచ్చారు. దీంతో వంద శాతం పన్నుల వసూలు లక్ష్యం నెరవేరింది. అందుకే దిలావర్‌పూర్ తక్కువలో తక్కువ 85 శాతం వసూలు కాగా.. కొన్ని గ్రామాలు వంద శాతం వసూలయ్యాయి.

## లోక్ అదాలత్‌లో 1154 కేసుల పరిష్కారం




కేసులను పరిష్కరిస్తున్న భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు

**న్యాయమూర్తి దేవేంద్రబాబు**

భైంసా, మార్చి, 16: లోక్ అదాలత్‌లో 1154 కేసులను పరిష్కరించామని భైంసా న్యాయమూర్తి దేవేంద్రబాబు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల రాజీతోనే ప్రశాంతమైన జీవనం లభిస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో వచ్చే తీర్పు అంతిమమైనదన్నారు. కేసుల రాజీతో కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. రాజీతో ఇరువర్గాలు విజయం సాధించినట్లేనన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సిశంకర్, న్యాయవాదులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
ఉచిత శిక్షణ-ఉపాధి
★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహీంద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

### అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

కుభీర్, మార్చి 16 : అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ అన్నారు. శనివారం మండలంలోని మాలేగాంవ్ గ్రామం లో నూతన కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈకేంద్రాల నుండి పోషకాహారాలను అందించడం జరుగుతోందని అన్నారు. చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు వారిలో లోపాలను గుర్తించి పోషక పదార్థాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠాపూర్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణకళ, అంగన్వాడీ టీచర్ టీ. శృతి, దత్తురాం పటేల్ పాల్గొన్నారు.

### పశువులకు టీకాలు

కుంటాల, మార్చి, 16: మండలంలోని అందకూర్‌లో పశువులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పశువైద్యాధికారి ప్రకాష్ తెలిపారు. వ్యాధి సోకిన పశువులకు వ్యాక్సిన్, వ్యాధి నియంత్రణకు మందులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి గంగాధరయ్య, సంతోష్, శ్రీధర్, గోపాలమిత్రలు భూమన్న ఉన్నారు.

సోన్, మార్చి 16 : మండలంలోని జాఫ్రాపూర్ గ్రామంలోని శనివారం సోన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ఈ మధ్య కాలం లో విషజ్వరాలు వస్తుండటంతో ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి సమక్షంలో వైద్యులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు రాజారెడ్డి, భూమారెడ్డి, ఉన్నారు.

### 18 నుంచి శిబిరాలు

ఖానాపూర్, మార్చి 16: పట్టణంలో ఈ నెల 18 నుంచి పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పశుసంవర్ధ శాఖ ఏడీ రామచంద్రుడు శనివారం తెలిపారు. వేసవికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయనున్నట్లు చెప్పారు. 18 నుంచి 20 వరకు విద్యానగర్, 21న గాంధీనగర్, 22న ఇంద్రానగర్, 23న శివాజీనగర్, 26న అంబేద్కర్‌నగర్, 27 సాయినగర్, 28న శ్రీరాంనగర్, ఏప్రిల్ 3న శాంతినగర్‌లో వైద్యులు అందుబాటులో ఉంటారని అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

నిర్మల్ టౌన్, మార్చి16 : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నత అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాలడారు. ఎన్నికల నిర్వహనకు యుద్ధ ప్రాతిపాదికన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలమని చెప్పారు. దివ్యాంగులకు ప్రత్యేక వసతులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అన్ని రాజకీయ పార్టీలు,అధికారులు పాటించాలని ఆదేశించారు. ఉల్లంగిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలింగ్ శాతం పెంచేందుకు ఓటరు అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రూట్‌మ్యాప్‌లు తయారు చేయాలని సూచించారు. పోలీస్‌శాఖ అధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా మరింత పెంచాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 7,34,828 ఉన్నారన్నారు. వీరి కోసం 923 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. నిర్మల్ ఖానాపూర్, ముథోల్ నియోజక వర్గాల్లో మే 13న ఎన్నికల పోలింగ్ ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలు, 26న పరిశీలన, 29న ఉప సంహరణ, మే13న పోలింగ్ ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణను పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక తనిఖీ బృందాలను నియమించామని చెప్పారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌పై ప్రత్యేక బృందాలు నిరంతరం పనిచేస్తాయన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖ పరంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తునట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలు 24 గంటలు పనిచేస్తాయన్నారు. నగదు 50 వేల కంటే ఎక్కువగా ఉంటే, అందుకు సంబంధించిన ఆధారాలు చూపాలని, లేనిపక్షంలో ఆ డబ్బులను సీజ్ చేస్తామని చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో మద్యం అక్రమ రవాణా, నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, ఏఎస్పీ శాంతిలాల్ పాటిల్. డీఎస్పీ గంగారెడ్డి, ఆర్డీవోలు రత్నకుమారి,అలోక్‌కుమార్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**



పెంబిలో కల్వర్టు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెంబి, మార్చి 16: గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ జొజ్జు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రూ. 10 లక్షలతో కల్వర్టు పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, స్వామీ, భూమేష్, మహేందర్ తదితరులు పాల్గన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## బీజేపీ కక్షపూరిత చర్యలు చేస్తే సహించేది లేదు

**ఖానాపూర్ బీఆర్ఎస్ నాయకులు**

ఖానాపూర్, మార్చి 16: కేంద్రలోని బీజేపీ ఎమ్మెల్సీ కవితపై కక్షపూరిత చర్యలకు పాల్పడితే ఊరుకోబోమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న హెచ్చరించారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలను అణిచివేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. కేసులను ఎత్తి వేసే దాకా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ అధ్యధ్యక్షు గౌరీకర్ రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, నాయకులు నరేశ్, సాయి, అజయ్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత



ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆవు ,లేగదూడ

తానూర్, మార్చి 16 : మహారాష్ట్ర నుండి ముథోల్‌కు ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గోవు, లేగ దూడను హిందూవాహిని, భజరంగ్‌దళ్ కార్యకర్తలు శుక్రవారం అర్ధరాత్రి పట్టుకుని ఎస్‌ఐకి సమాచారం అందించారు. మండల కేంద్రం తానూర్‌లోని మహాలక్ష్మీ ఆలయం వద్ద ఆటోను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సందీప్ సిబ్బందితో అక్కడికి చేరుకుని గోవు, లేగదూడతో ఆటోను పోలీస్ స్టేషన్ తరలించారు. నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. పశువులను భైంసా గోశాలకు తరలించామని ఎస్ఐ తెలిపారు.

## నిర్మల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నిర్మల్ అర్బన్, మార్చి 16 : నిర్మల్ పట్టణంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారి వాసు రామ్ దాడులు నిర్వహించారు. మొత్తం ఆరు దుకాణాల్లో దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో మూడు హోటళ్ళు, మూడు పాల దుకాణాలు ఉన్నాయి. వీటిలో తనిఖీలు నిర్వహించగా నాణ్యత ప్రమాణాలు పాటించని వాటికి రూ.92,000 జరిమాన విధించారు. వ్యాపారస్తులు ప్రజలకు నమ్మకం కలిగేలా నాణ్యత ప్రమాణాలు పాటించి వ్యాపారాలు నిర్వహించాలని, దుకాణ దారులందరూ లైసెన్స్‌లను కలిగి ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

### ఆర్థిక సాయం



లక్ష చెక్కును అందజేస్తున్న ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, సిబ్బంది

భైంసా, మార్చి, 16 : పట్టణంలోని శివాజీ నగర్‌కు చెందిన ఏఎస్సై కదం బాలాజీ ఇటీవల మృతి చెందడంతో 1989 బ్యాచ్‌కు చెందిన పోలీసులు శనివారం ఆర్థిక సాయం కింద రూ. లక్ష చెక్కును అందించారు. ఇందులో ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, లక్ష్మణ్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూగర్భ జలాలను పెంచేందుకే ఇంకుడు గుంతలు



దిలావర్‌పూర్‌లో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న ఎంపీడీవో

దిలావర్‌పూర్, మార్చి 16 : భూగర్భజలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఎంపీడీవో అరుణారాణి సూచించారు. శనివారం మండల కేంద్రమైన దిలావర్ పూర్ గ్రామంలోని టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామం లో తమ ఇంటి పరిసరాల్లో రూఫ్ వాటర్ ద్వారా వచ్చె వర్షపు నీరు, వృథా కా కుండ ఉండేందుకు గాను ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి ఇస్తుందని అన్నారు. దిని వలన భూగర్భజళాలు పెరిగి భవిష్యత్ తరాలకు ఎం తగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈమే వెంటా ఏపీవో దివ్యరెడ్డి తదితరులున్నారు.


# దేవరకోట ఆలయంలో ఘనంగా పల్లకీ సేవ



ఆలయంలో పల్లకీని ఊరేగిస్తున్న భక్తులు

నిర్మల్ అర్బన్, మార్చి 16 : నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దేవరకోటలో శనివారం స్వామి వారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి-లక్ష్మీ దేవి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గోవిందనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసు రాంలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీదర్, ఆలయ దర్మకర్తలు రాజేశ్వర్, దేవేందర్‌గౌడ్, రంగు రవి కిషన్, భక్తులు తదిత రులున్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



దస్తురాబాద్ : పాఠశాలలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న అధికారులు,సిబ్బంది

దస్తురాబాద్,మార్చి16 : సోమవారం నుండి జరగబోయే పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్‌డెంట్ శ్రీనివాస్ రెడ్డి, డిపార్టుమెంట్ అధికారి వెంకటరమణ తెలిపారు. దస్తురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలోని తరగతి గదులలో శనివారం హాల్ టికెట్ నంబర్లు వేశారు. గదులను సిబ్బందితో శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలోని రెండు ఉన్నత పాఠశాలు, ఆశ్రమ పాఠశాల మల్లాపూర్ (బాలురు), మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల(బాలికలు), కేజీబీవీ పాఠశాల, కడెం మండలంలోని అంబారిపేటపాఠశాలలకు చెందిన మొత్తం 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. ఇందులో 113 మంది విద్యార్థులు తెలుగు మీడియం, 57 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు హాజరుకానునాట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గంగాధర్,సీఆర్‌పీలు తిరుపతి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, మార్చి16: రేపటి నుండి జరిగే పదవ తరగతి బోర్డు పరీక్షలకు పరీక్ష కేంద్రం స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ ఆడెపు రాజేశ్వర్ అన్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.30 వరకు పరీక్ష ఉంటుందని, 197 విద్యార్థులు పరీక్ష రాస్తుండగా 13 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో డీవో రాజేశ్వర్, సతీష్, వెంకట్ రావు, తదితరులు ఉన్నారు.

### ఓటు హక్కుపై అవగాహన

దస్తురాబాద్,మార్చి16 : మున్యాల తండాలో ఆర్ఐ గంగన్న శనివారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు ఈవీఎంలో ఓటు ఎలా వేయాలి, పని చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మధు, బీఎల్వో సరోజ, నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కడెం, మార్చి 16: మండలంలోని చిట్యాల్ సమీపంలోని గోదావరి నుండి శనివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలంగా గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు రావడంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ మేరకు పట్టుకున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు కడెం ఎస్ఐ కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు.

### పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

దస్తురాబాద్,మార్చి 16 : గొడిసేర్యాల ప్రాథమికోన్నత పాఠశాలకు కోండ్ర పెద్ద సత్తన్న-లక్ష్మి రూ.6,500 విలువైన సౌండ్ సిస్టంను వితరణ చేశారు. అలాగే విహారయాత్ర సందర్భంగా విద్యార్థులకు భోజన సదుపాయం రూ.8వేలు అందజేసిన కోండ్ర కిషన్‌ను పాఠశాల బృందం సన్మానించింది. కార్యక్రమంలో హెచ్‌ఎం బీ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఒడిసే మాణిక్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 19న తైబజార్ వేలం

ఖానాపూర్, మార్చి 16 : పట్టణంలోని అంగడీబజార్ ఖాళీ ప్రాంతంలో నిర్వహించే వారసంతలో మున్సిపల్ టాక్స్ వసూల్ చేయుటకు ఈనెల 19న వేలం నిర్వహించనున్నట్లు శనివారం కమిషనర్ మనోహర్ తెలిపారు. రోడ్లపై తోపుడు బండ్లు, లారీ, ట్రాలీ ఆటోల కోసం వేలం ఉంటుందని అన్నారు. వేలంలో పాల్గొనేవారు ఈ నెల 18లోపు మున్సిపల్ కమిషనర్ పేరుపైన రూ.2లక్షల డీడీ చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

### పరీక్ష ప్యాడ్లు పంపిణీ

భైంసా, మార్చి, 16: విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని ప్రజా ట్రస్ట్ వ్యవస్థాపకులు మోహన్ రావు పటేల్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈయన వెంట నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, మార్చి, 16: మండలంలోని మచ్కల్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శనివారం మోహన్ రావు ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు.

### హమాలీ యూనియన్ సమావేశం

భైంసా, మార్చి, 16: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ సమావేశం యూనియన్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ మార్కెట్ హమాలీలకు పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, బోనస్ ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివాజీ, ముత్యం, సందేష్, రాజుబాయి, పొత్తూరి సావిత్రిబాయి, విట్టల్, సలీం ఉన్నారు.

### సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

లోకేశ్వరం, మార్చి, 16: మండలంలోని మన్మద్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు మంజూరు కాగా ఎంపీపీ లలితా భోజన్న శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్‌రావు, శేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్ఐకి సన్మానం

లోకేశ్వరం, మార్చి, 16 : ఎస్సై రాజును పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజారాం, సురేశ్ రావు, రాజేందర్, వినోద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పౌష్టికాహారం తీసుకోవాలి

కుంటాల, మార్చి, 16 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద అన్నారు. శనివారం మండలంలోని లింబా (కే) గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంట్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, బాలికలతో సమావేశం నిర్వహించి న్యూట్రీషియన్, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గిరిధర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

నిర్మల్ చైన్‌గేట్, మార్చి,16 : పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం వైద్య సిబ్బంది కుష్టు వ్యాధి సర్వే చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

### 31 వరకు గడువు పొడిగింపు

నిర్మల్ టౌన్, మార్చి 16 : తెలంగాణా గురుకుల కళాశాలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్‌మీడియట్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును ఈనెల 31 వరకు పొడగిస్తున్నట్లు సోఫీనగర్ గురుకుల కళశాల ప్రిన్సిపల్ గంగాశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

### స్పెల్ వన్ మూల్యాంకనం ప్రారంభం

నిర్మల్ అర్బన్, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం స్పెల్ వన్‌లో భాగంగా నిర్వహించే ఇంగ్లీష్, గణితం, పొలిటికల్ సైన్స్, హిందీ సబ్జెక్టులకు సంబంధించి మూల్యాంకనం ప్రారంభమయినట్లు క్యాంప్ ఆఫీసర్ పరుశరాం తెలిపారు.

### నేడు విద్యుత్‌కు అంతరాయం

ముథోల్, మార్చి, 16: మండల కేంద్రమైన ముథోల్‌లో ఆదివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు (2 గంటలు) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీ లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా విద్యుత్ వైర్లు, స్తంభాలు మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. దీనికి వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.